నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
1
సోమవారం | అక్టోబర్ 09, 2023 | www.navatelangana.com



ఆడపడుచులకు అండగా ప్రభుత్వం:జడ్పీటీసీ

నవతెలంగాణ-గండీడ్

మండల పరిధిలోని కొంరెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి బతుకమ్మ చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపడుచులకు అండగా ప్రభుత్వం ఉంటుందన్నారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని ఈ సందర్భంగా వారు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ జంగాళ్ల లక్ష్మీ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

9న చలో హైదరాబాద్

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్



రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గత 15 రోజులుగా సమ్మెలో ఉన్న ఆశాలందరూ సోమవారం రోజు కోటిలోని కమీషనరేట్ కార్యాలయం ముందు జరిగే మహాధర్నాకు జిల్లాలోని అన్ని సెంటలల్లో పని చేస్తున్న వర్కర్లందరూ రావాలని కోరారు. నిరవధిక సమ్మెలో భాగంగా ప్రభుత్వం స్పందించకపోవడంతో 9వ తేదీన చలో కమిషనరేట్ కార్యక్రమం చేపట్టమన్నారు. జిల్లాలోని అన్ని పీహెచ్సీ పరిధిలోని ఆశ వర్కర్లందరూ ఉదయం 11 గంటల వరకు హైదరాబాదులోని కోటిలో గల వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ కార్యాలయం ముందు జరిగే మహాధర్నాలో జిల్లాలోని ఆశ వర్కర్లందరూ తరలి వెళ్లాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు

కొలిక్కిరాని కసరత్తు

కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక తుదిరూపం దాల్చలేదు. కొన్ని రోజులు సర్వేలు అంటూ కాలయాపన చేసిన అదిష్టానం ఇప్పుడు సీడబ్ల్యూసీ వడపోడపోత అంటూ రోజుల తరబడి కాలయాపన చేస్తున్నారు. కొంత మంది నాయకులు అయితే పంతం కోసం పాకులాడుతున్నారు. తాను పట్టిన కందేలుకు మూడే కాళ్లు అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. మూడునెలలుగా కాంగ్రెస్ టికెట్ల కేటాయింపులో ఉండగా బీఆర్ఎస్ ఇప్పటికే ప్రచారం రెండు రౌండ్లు పూర్తి చేసుకొని మూడో రౌండ్‌కు సీద్ధం అవుతున్నారు. ప్రారంభ కార్యక్రమాలు, శంకుస్థాపనలు, కొత్త జీవోలను తీసుకొచ్చి పనులు మొదలు పెడుతున్నారు. ఇక బీఎస్పీ,బీజేపీలు ఉనికికోసం పాకులాడుతుండగా సీపీఐ(ఎం),సీపీఐ మాత్రం ప్రజా సమస్యలే ఎజెండగా ఉద్యమాలు చేస్తున్నారు.

- చక్రం తిప్పుతున్న వంశీచంద్‌రెడ్డి
- సర్వేలు నాయకుల అభిప్రాయాలు కాదని నిర్ణయాలు
- మూడో రౌండ్‌లో బీఆర్ఎస్ ప్రచారం
- ప్రచారాలు మొదలు పెట్టిన పలు పార్టీలు



నవతెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిలాలో రాజకీయాలు వేడెక్కాయి. బీఆర్ఎస్ ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించడంతో ప్రచారం మొదలు పెట్టింది. ఇక కాంగ్రెస్ మాత్రం వడపోత కార్యక్రమంలోనే ఉన్నారు. గతంలో కల్వకుర్తి నుండి ఎమ్మెల్యేగా గెలిచిన వంశీచంద్‌రెడ్డి ఇప్పుడు ఎఐసీసీ మెంబరుగా ఢీల్లీలో ఉన్నారు. ఆయన అదిష్టానం దగ్గర ఎవరి పేరు చెబితే వారికే టికెట్ వస్తుందపూ ప్రచారం జరుగుతోంది. అందుకే కల్వకుర్తి నుంచి రెండేళ్లుగా కాంగ్రెస్ పార్టీని ప్రజలలోకి తీసుకెళ్లడానికి కృషి చేసిన సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డికి మొండి చెయ్యి చూపుతున్నారు. ప్రజాదరణ కల్గిన సుంకిరెడ్డిని కాదని ఇప్పుడు రెండు రోజుల క్రితం పార్టీలో చేరిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి టికెట్ ఇస్తారనే ప్రచారం జరుగుతోంది. ఇక బీఆర్ఎస్ అభ్యర్థి ప్రజాధరణ కోల్పోయాడని అనేక సర్వేలు చెబుతున్నా.. తిరిగి టికెట్ అయనకే ఇచ్చారు. ముందు అనేక సర్వేలు చేయించినా సర్వేల నివేదికలను ఏమాత్రం పరిగణలోకి తీసుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఇక నాగర్‌కర్నూల్ నుండి నాగం జనార్ధన్‌రెడ్డి, రాజేశ్‌రెడ్డి, కొల్లాపూర్ నుండి జూపల్లి కృష్ణారావు,చింతలపల్లి జగదీశ్వరరావులు పోటీ పడుతున్నారు.. వనపర్తి నుంచి మాజీ మంత్రి చిన్నారెడ్డి ఎంపీపీ మేఘారెడ్డిలు టికెట్ ఆశిస్తున్నారు. గద్వాల నుంచి ఇటీవలనే కాంగ్రెస్‌లో చేరిన సరిత తిరుపతయ్య గట్టి పోటి ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. దేవరకద్ర మేఘారెడ్డి, మహబూబ్‌నగర్ సంజీవ్‌ముదిరాజ్, మక్తల్ శ్రీహరి, సిద్ధార్థరెడ్డి, నారాయణపేట నుంచి ఎర్ర శేఖర్ టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.

తుది కసరత్తు

కాంగ్రెస్ నుంచి పోటీ చేసే అభ్యర్థుల ఎంపిక తుది దశకు చేరుకొన్నది. ముఖ్యంగా ఆదివారం మధ్యహ్నం డిల్లీలో కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటి సమావేశం అయ్యారు. ఉమ్మడి జిల్లాలో ఇప్పటికే పలు స్థానాలలో ఏకాభిప్రాయం వచ్చినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా అయితే కల్వకుర్తి,నారాయణపేట, జడ్చర్ల , నాగర్‌కర్నూల్, కొల్లాపూర్ వంటి స్థానాలలో ఇంకా సందిగ్ధం తొలగలేదు. ఇక బీఆర్ఎస్ ఇప్పటికే అభ్యర్థుల ప్రకటన చేయగా బీఎస్పీ సైతం కొన్ని స్థానాలను ప్రకటించుకొని ప్రచారం మొదలు పెట్టింది. జనసేన పార్టీ నుంచి నాగర్‌కర్నూల్ అభ్యర్థిగా వంగ లక్ష్మన్‌గౌడ్‌ను ఖరారు చేశారు. ఇప్పటికే ఆయన ప్రచారం మొదలు పెట్టారు. ఇక బీజేపీ పేర్లను ప్రకటించాల్సి ఉంది. ఇక సీపీఐ(ఎం),సీపీఐలు మాత్రం ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండగా అనేక అందోళనలు చేస్తు ప్రజల మధ్యన ఉంటున్నారు.

20వ రోజుకు చేరుకున్న నిరాహార దీక్ష



నవతెలంగాణ-గండీడ్

గండీడ్ మండలాన్ని వికారాబాద్ జిల్లాలో విలీనం చేయాలని మండల కేంద్రంలో తలపెట్టిన నిరాహార దీక్ష ఆదివారానికి 20 రోజులకు చేరింది. వికారాబాద్ జిల్లా సాధన సమితికి మద్దతుగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బోర్ కృష్ణయ్య ఆదేవిధంగా వెన్నచెడ్ గ్రామానికి చెందిన నిరుద్యోగ యువత భారీ సంఖ్యలో మద్దతు తెలిపారు.మహబూబ్ నగర్ వద్దువికారాబాద్ ముద్దు అనే నినాదంతో నిరాహార దీక్షను ఉధృతం చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి గండీడ్ మండలాన్ని వికారాబాద్ జిల్లాలో విలీనం చేయాలని వారు డిమాండ్ చేశారు.విలీనం చేయకుంటే నిరవధిక సమ్మెను ఉధృతం చేసి,రాస్తారోకో ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు జంగల్ల వెంకటయ్య, మైపాల్ గౌడ్, వెంకటేష్,బల్సార్ గొండ ఉప సర్పంచ్ వేపూరి కృష్ణయ్య, జిన్నారం ఉప సర్పంచ్ బాలకృష్ణ, నరేందర్,బాలయ్య, వెన్న చెడు యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ గ్రామపంచాయతీగా జాతీయ అవార్డుకు సర్పంచ్ లలిత మంజునాయక్ ఎంపిక



నవతెలంగాణ- రాజాపూర్

బాలానగర్ మండలంలోని ఊటుకుంట తండా గ్రామపంచాయతీని బహుజన సాహిత్య అకాడమీ వారు పరిశీలించి ఉత్తమ గ్రామపంచాయతీ గా పరిగణించి జాతీయ అవార్డుకు ఎంపికైనట్లు ప్రకటించారు. ఈనెల అక్టోబర్ 15వ తేదీన ఢిల్లీలో జరగబోయే బహుజన జాతీయ కమిటీ సదస్సులో అవార్డు పొందనున్నారు. ఉత్తమ గ్రామపంచాయతీగా జాతి అవార్డు పొందుటకు గల కారణాలు ఊటుకుంట తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ లలిత మంజు నాయక్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. సీసీ రోడ్డు , అండర్ డ్రైనేజ్, గ్రామపంచాయతీ భవనము, రెండు గుడిలు, స్మశాన వాటిక,ఇరిగేషన్ షెడ్, క్రీడా పంగనము, బీటీ రోడ్డు, రోడ్డు పొడవునా వీధిలైట్లు స్తంభాలు, ప్రభుత్వ పాఠశాల మరమ్మతులు,అంగన్వాడి భవనం, గ్రామపంచాయతీలో అంత్యక్రియలకు 5000 రూపాయలు ఆర్థిక సాయంగా ప్రకటిస్తున్నారు. మా గ్రామ పంచాయతీని ఉత్తమ గ్రామ పంచాయతీగా ప్రకటించిన బహుజన జాతీయ కమిటీ వారికి ధన్యవాదాలు తెలిపారు. జాతీయ అవార్డు పొందినందుకు చాలా సంతోషకరమైన విషయన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం...



నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలోని ఈదిగానిపల్లి గ్రామనికి చెందిన ఏలగొండ శ్రీనివాస్ రెడ్డి(63) అనారోగ్యంతో మరణించారు.మృతికి సంతాపం తెలిపిన బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి. శ్రీనివాస్ రెడ్డి(63) అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ. 5 వేల ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అలివేలు శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నరేందర్ రెడ్డి, అభిమన్యు యువసేన మండల ఉపాధ్యక్షులు రామని రాఘవేందర్, గ్రామ అధ్యక్షులు కాగుల రాములు యాదవ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు జెనిగెల శేఖర్ యధవ్, బండకాడి అఖిల్, బాలస్వామి, వెంకటరెడ్డి, పవన్, రమేష్, మల్లేష్, గణేష్, రామనీ వెంకటేష్,బాగం మల్లేష్, సుంకు మల్లేష్, గొల్ల శేఖర్, రాజు,సంజీవ, యువసేన సభ్యులు పాల్గొన్నారు.

ఆశాల వంటావార్పు



మహబూబ్ నగర్ : పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 18 వేల రూపాయలు ఆశ వర్కర్లు అడగడం తప్పేమీ కాదని తెలంగాణ ఆశ వర్కర్స్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఆశ వర్కర్లు టెంట్ దగ్గరే వంటా వార్పు కార్యక్రమం చేశారు. అదేవిధంగా వండుకొని భోజనం చేశారు. వంట వార్పు చేసిన వారిలో తెలంగాణ ఆశ వర్కర్స్ రాష్ట్రనా యకురాలు సాధన, జిల్లా నాయకురాలు యాదమ్మ, మహాలక్ష్మి, పద్మ ,సునీత ,నిర్మల అమృత, భువనేశ్వరి,సీఐటీయూజిల్లా కోశాధికారి బోల్లెచంద్రకాంత్, సౌజన్య, చంద్రలేఖ పాల్గొన్నారు.

బాలానగర్ : ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని గత పది రోజుల నుండి బాలానగర్ బస్టాండ్ కూడలి వద్ద జాతీయ రహదారిపై ధర్నా నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో కనీసం వారికి ఒక పూట భోజనం సదుపాయం ఆదివారం కల్పించాలని దృఢ సంకల్పంతో మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దరేవెల్లి ఆది రమణారెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బాలనగర్ మండల కేంద్రంలో ఆశా వర్కర్ల ఒంటవార్పు ప్రోగ్రాం కు బాలనగర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఆదిరమణ రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న బాలానగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శంకర్ నాయక్. రాజేశ్వర్ రెడ్డి. బాలనగర్ ఓబిసిఎల్ అధ్యక్షులు యాదయ్య. యూత్ అధ్యక్షులు రఘు యాదవ్,అసెంబ్లీ సెక్రటరీ లక్ష్మణ్ నాయక్, ఉడిత్యాల్ యాదయ్య, బాలనగర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఏటీఎం నర్సింలు, జంగయ్య. హాతిరాం, శ్రీనివాస్ రఫిక్ ఉన్నారు.



బాలానగర్ మండల నూతన రజక సంఘం ఎన్నిక



నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల నూతన రజక సంఘం అధ్యక్షులు ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.బాలనగర్ మండల రజక సంఘం నూతన కమిటీ ఆదివారం మండల కేంద్రంలో భవాని ఆలయంలో నూతన కమిటీ ఎన్నుకున్నారు.మండల రజక సంఘం అధ్యక్షులుగా చిట్యాల.శంకర్ గుండెడు ఉపాధ్యక్షుడిగా సి.చెన్నయ్య .ప్రధాన కార్యదర్శిగా ఆర్. భాస్కర్. కోశాధికారిగా ఆర్సీఎం నవీన్ కుమార్ .కార్యదర్శిగా సి నర్సింలు, జై జైపాల్ కార్యవర్గ సభ్యుడు సి రమేష్ యువత మండలాధ్యక్షుడుగా రేవల్లి నరేష్ ఉపాధ్యక్షుడిగా సి.సతీష్ ప్రధాన కార్యదర్శిగా ఆర్ ప్రదీప్ కుమార్ కోశాధికారిగా జై.మధు,కార్యదర్శిగా సి.కృష్ణ ఎన్నుకున్నారు.కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు బోడ జానంపేట యాదయ్య,జంగయ్య, రవి కుమార్, కృష్ణయ్య , మధు ,గ్రామ అధ్యక్షుడు రాములు, రామయ్య, పాల్గొన్నారు.

నేడు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-గండీడ్



మండల పరిధిలోని చిన్నవార్వాల్,పెద్దవార్వాల్ గ్రామాల్లో సోమవారం గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ,మత్స్యకారుల భవన ప్రారంభోత్సవం ,సీసీ రోడ్ శంకు స్థాపన, లింగాయపల్లి నుండి వెన్నచేడ్ బీటీ రోడ్ శంకుస్థాపన, వెన్నచెడ్ 25 లక్షల ఎస్సీ కమ్యూనిటీ హాల్ భూమి పూజ, జంగంరెడ్డిపల్లి, తువ్వగడ్డ తండా,పరుగుతాండ బీటీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి హాజరవుతున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యా నాయక్ విలేకరుల సమావేశంలో తెలిపారు.కార్యక్రమానికి ఆయా గ్రామ సర్పంచులు,ఎంపీటీసీలు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, కన్వీనర్లు, గ్రామ కమిటీ అధ్యక్షులు,బీఆర్ఎస్ కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-గండీడ్

మండల కేంద్రంలో జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో 1985-86 లో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు.ఆత్మీయ పలకరింపు,ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు.విద్యాబుద్ధులు నేర్పిన స్వర్గస్తులైన గురువుల చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఆత్మీయ సమ్మేళనం లోపాల్గొన్న గురువులు భద్రయ్య,సాయన్న, చెన్నారెడ్డి,బుగ్గయ్య,బసవరాజ్ లను శాలువాతో సన్మానించి,జ్ఞాపకాలను అందజేశారు.సుమారు36 ఏళ్ల క్రితం చేసిన అల్లరి,గడిచిన రోజులు,ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగాలు,జీవనోపాధి మార్గాలు అన్నీ పంచుకున్నారు. సుమారు 60 మంది పైగా పూర్వ విద్యార్థులందరూ ఒకే చోట చేరడంతో సందడి నెలకొంది.కొంతమంది ఉపాధ్యాయులుగా, మరికొందరు ప్రజా ప్రతినిధులుగాస్థిరపడ్డారు.వారి యొక్క అనుభవాలను, పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఉత్సాహంగా గడిపారు. అనంతరంసహపంక్తి భోజనాలు చేశారు. ఆత్మీయ కలయికకు కృషిచేసిన కొండారెడ్డి, లక్ష్మీకాంత్,ప్రభాకర్ రెడ్డి,గిరమోని శ్రీనివాస్, గంగాధర్, అలవేలు,సులోచన,ఉమాదేవి,సువర్ణ తదితరులను తోటి విద్యార్థులు అభినందించారు.

సమసమాజ నిర్మాణంలో భాగమే ఆదర్శ వివాహాలు

- శాస్త్రీయ ఆలోచన విధానం పెంపొందింప చేసుకోవాలి
- ఆదర్శవంతులే ఇటువంటి పెళ్లి చేసుకుంటారు
- వక్తలు కిల్లే గోపాల్, అబ్దుల్లా ఖాన్, రామ్ రెడ్డి

నవ తెలంగాణ- మహబూబ్ నాగర్ ప్రాంతీయ ప్రతినిధి

కమ్యూనిస్టులు కోరుకునే సమసమాజ నిర్మాణంలో భాగమే ఆదర్శ వివాహాలు. వ్యక్తిగత జీవితాలు ఆదర్శంగా ఉన్నవారే ఇటువంటి పెళ్లిలకు ముందుకు వస్తారు. శాస్త్రీయ ఆలోచన విధానం పెంపొందింప చేయడం ద్వారా కుల మత రహిత సమాజం కోసం పాటుపడాలని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఆర్ రామ్ రెడ్డి, అబ్దుల్లా ఖాన్ కిల్లెగోపాల్, పలువురు మేధావులు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అరుంధతి భవన్‌లో మహబూబ్‌నగర్ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ .రాములు, టి. రేణుకల ఆదర్శ వివాహం జరిపించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బూజు పట్టిన పాత సాంప్ర దాయాలను వదిలి నవీన నాగరికతను పెంపొందింప చేయడం ద్వారానే దోపిడీ లేని సమాజం వస్తుందని వారన్నారు. మన ఆచారాలు వ్యవహారాలు సంస్కృతి పురోగమన దిశలో ఉండాలి తప్ప తిరుగమనములో ఉండరాదని సూచించారు. సమాజంలో శాస్త్రీయ ఆలోచన విధానం కొరవడితే అశాస్త్రీయ భావజాలం రాజ్యమేలుతుందన్నారు.గతంలో గాంధర్వ, రాక్షస, సంప్రదాయ పెళ్లిలు జరిగేవని చేప్పారు. కాలానుగుణంగా, కులమ తాలకతీతంగా ఆదర్శ వివాహాలు చేసుకోవడం శుభ సూచకమన్నారు. నిరంతరం ఉద్యమాల బాటలో నడుస్తున్న రాములుకు రేణుక తోడై ఉండడం స్వాగతిస్తున్నామన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంతకర్త కార్ల్‌మార్క్స్ జెన్నీల వివాహం ఆ తర్వాత వారి జీవితం ఆదర్శనీయమని కొనియాడారు. వివాహంలో సీనియర్ సిటిజన్ జగపతిరావు హనుమంతు, మహిళా నాయకురాలు పద్మ ,విశ్రాంతి ఉపాధ్యాయులు కిష్టయ్య ,ధర్మానాయక్ ,రవి, వాడాల వెంకటయ్య, వీరాంజనేయులు, కురుమూర్తి, భాస్కర్ రెడ్డి, ఉమాదేవి, మల్లెల మాణిక్యం, కార్మిక నాయకులు కురుమూర్తి ,చంద్రకాంత్ ప్రవీణ్ ,ప్రశాంత్, భరత్,భాస్కర్ పాల్గొన్నారు.



కేవీపీఎస్ జెండా ఆవిష్కరణ

మహబూబ్‌నగర్ డెస్క్: మహబూబ్ నగర్ జిల్లా మూసాపేట్ మండలం, వేముల గ్రామంలో కేవీపీఎస్ జెండాను కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కావలి పరశురాం ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో జిల్లా అధ్యక్షులు కావలి పరశురాం, ఉపాధ్యక్షులు వెంకట్ రాములు మాట్లాడుతూ అంట రానితనం దళితులపై దాడులు అత్యాచారాలు హత్యలు అరికట్టేందుకు సామాజిక ఆర్థిక సమానత్వ సాధన, కుల వివక్ష నిర్మూలనకై 1998 అక్టోబర్ రెండున కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఏర్పడిందన్నారు. దళిత గిరిజన బలహీనవర్గాల పై కొనసాగుతున్న అంటరానితనం, కులవివక్ష నిర్మూలనకై పోరాడు తుందన్నారు.కేవీపీఎస్ పోరాడి సాధించిన విజ యాల లో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం మరియు ఎస్సీ ,ఎస్టీలకు ఉచిత కరెంటు జీవో నెంబర్ 342ను అదేవిధంగా జస్టిస్ పున్నయ్య కమిషన్ ఎస్సీ,ఎస్టీ చైర్మన్ నియమించడంలో విజయాలు సాధించామన్నారు. దళితులు చనిపోతే తమ శవాలను పూడ్చుకునే ఆరడుగుల స్థలం కూడా లేక నానా ఇబ్బందులు పడ్డారనీ ,గ్రామాల్లోని ప్రతి దళితవాడకు శ్మశాన స్థలం ప్రభుత్వమే కేటాయించాలని కోరుతూ దశలవారీ పోరాటాలు నిర్వహిం చిందన్నారు. మండల ధర్నాలు,కలెక్టరేట్ల ఎదుట ఆందోళనలు నిర్వహించిందన్నారు. స్థలం కేటాయించాలని, ఇప్పటికే ఉన్న శ్మశాన స్థలాలకు రక్షణ కల్పించి,ఆక్రమించిన వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి శిక్షించాలని కోరుతూ 2008 సెప్టెంబర్ 1న శవ పేటికలతో చలో అసెంబ్లీ నిర్వహించిం దన్నారు. ఆర్టీసీ క్రాస్ రోడ్డులో పోలీసుల అడ్డుకోగా అక్కడే బైఠాయించడంతో ఈ విషయంపై అసెంబ్లీలో చర్చిస్తామని చెప్పిన స్పీకర్,ఫ్లోర్ లీడర్ మాట తప్పారని గుర్తుచేశారు. ,తిరిగి దీనిని కొనసాగింపుగా 2008 డిసెంబర్ 22న జిల్లా కలెక్టరేట్లను శవ పేటికలతో ముట్టడించారు.జిల్లా కలెక్టరేట్ల ఎదుట శవాలతో కూడిన బొమ్మలను తగలబెట్టడం జరిగిందన్నారు. దీనికోసం జీవో నెంబర్ 1235 విడుదల చేసింది.కేవీపీఎస్ 25 ఏళ్ల ఉద్యమ ప్రస్థానంలో ఎక్కడ దాడులు,హత్యలు,అత్యాచారాలు జరిగినా బాధితుల పక్షాన బాధ్యతగా పనిచేసిందన్నారు.రాబోయే రోజుల్లో రాజ్యాంగం రిజర్వేషన్లు,ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణ, సామాజిక న్యాయం వంటి లక్ష్యాల కోసం కేవీపీఎస్ పనిచేస్తోందన్నారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అరుణ రఘుపతి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, వివిధ సంఘాల నాయకులు రామచంద్రయ్య ,మన్నెంకొండ కొండన్న, రవి గౌడ్, బుగ్గన్న, ఆంజనేయులు పాల్గొన్నారు.



సేవాగుణ సంపన్నుడు‘ అభిమన్యుడు ’

నవ తెలంగాణ- రాజాపూర్

ఇదిగానిపల్లి గ్రామంలో పాఠశాల అదనపు గదుల ఏర్పాటు అదనపు గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే డా". సి. లక్ష్మారెడ్డి. సమాజ సేవలో రాణిస్తూ.. పలు సేవా కార్యక్రమాలు చేస్తూ తనదైన శైలిలో రాణిస్తూ పలువురి మన్ననలు పొందుతున్నారు. జడ్చర్ల భారత రాష్ట్ర సమితి యువ నాయకులు చించోడ్ అభిమన్యు రెడ్డి. అంత్యక్రియలకు, పెళ్లిళ్లకు ఆర్థిక సహాయాలు చేయడమే కాకుండా వికలాంగులకు ద్విచక్ర వాహనాలు అందించడమే కాకుండా... పలు ఆలయాల నిర్మాణానికి చేయూతనిస్తూ సేవాగుణ సంపన్నుడు అభిమన్యుడు అని పేరు తెచ్చుకున్న అభిమన్యుడు తాజాగా రెండు పాఠశాల అదనపు గదులకు శ్రీకారం చుట్టారు. రాజాపూర్ మండలం ఇదిగానిపల్లి గ్రామంలో గల పాఠశాల విద్యార్థులు పాఠశాల అదనపు గదులు లేక విద్యాభ్యాసానికి ఇబ్బందులు పడుతున్నారని ఆ గ్రామానికి చెందిన కొందరు అభిమన్యుని దృష్టికి తీసుకు వెళ్లడంతో స్పందించిన ఆయన రెండు అదనపు పాఠశాల గదుల నిర్మాణానికి ముందుకు వచ్చారు. తన నాయినమ్మ కీ శే. శ్రీ రేణుకాదేవి గారిలి జ్ఞాపకార్థంతో ఏర్పాటు చేసిన రెండు పాఠశాల అదనపు గదులను శనివారం జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చేత ప్రారంభించారు. అడగగానే పాఠశాల అదనపు గదులను నిర్మించి ఇచ్చిన దాత అభిమన్యు రెడ్డికి పాఠశాల ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు అభిమన్యు రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆ భగవంతుని కృప ఉన్నన్ని రోజులు సేవా కార్యక్రమాలు చేస్తూనే ఉంటానని, సేవ చేయడంలో ఉన్న సంతృప్తి మరెందులోనూ ఉండదని ఈ సందర్భంగా చించోడ్ అభిమన్యు రెడ్డి పేర్కొన్నారు.



రజక సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ



నవతెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో ఆదివారం రజక సంఘం భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ రఘునాథ్ రెడ్డి, భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టారు. కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి నిధులనుంచి 10 లక్షలు మంజూరు చేశారని సర్పంచ్ పేర్కొన్నారు, పనులు త్వరగా త్వరగా పూర్తి చేసి గడువులోగా నిర్మాణ పనులు పూర్తిచేయాలని నిర్వాహకులకు సర్పంచ్ సూచించారు. కార్యక్రమంలో తుంకుంట సింగిల్ విండో మాజీ చైర్మన్ రవీందర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ, విద్యాసాగర్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ఎండి సర్దార్, రజక సంఘం గ్రామ అధ్యక్షులు ఎల్లయ్య, నాయకులు, దయాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, కుమార్, ఆటో రాజు, రవీందర్, శ్రీనివాసులు పాల్గొన్నారు

అభివృద్ధికి అండగా నిలవాలి : మంత్రి



నవతెలంగాణ వనపర్తి

సుదీర్ఘకాలం తర్వాత రాష్ట్రం ఏర్పాటయి చిరవేగంగా కొనసాగుతున్న అభివృద్ధికి ప్రజలంతా అండగా నిలవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్లోని కర్మన్ఘాట్ వంగా అనంతరెడ్డి గార్డెన్స్, మణికొండ పంచవటి కాలనీలో హైదరాబాద్ లో ఉంటున్న వనపర్తి ఓటర్ల ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పదేళ్లలో వనపర్తి వందేళ్ల భవిష్యత్ నిర్మించామన్నారు. తాగునీటికి, సాగునీటికి లోటు లేకుండా తీర్చిదిద్దామన్నారు. లక్ష పై చిలుకు ఎకరాలకు సాగునీరు తీసుకువచ్చామన్నారు. మరో 25 వేల ఎకరాలకు సాగునీరు రాబోతున్నదన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలతో దక్షిణ తెలంగాణ సస్యశ్యామలం అవుతుందన్నారు. వనపర్తిలో మెడికల్ , ఇంజనీరింగ్, ఫిషరీస్, వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలల ఏర్పాటుతో విద్యారంగం బలోపేతం చేశామన్నారు. నూతనంగా నిర్మించబోయే ఐటీ టవర్ వనపర్తికి మరో ఐకాన్ గా నిలవనున్నదన్నారు. సాగునీటి రాకతో వలసలు ఆగిపోయాయన్నారు. ఇతర రాష్ట్రాల నుండి పాలమూరుకు ఉపాధి కోసం వలసలు వస్తున్నారన్నారు.



గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధిని గమనించాలన్నారు. విద్య, వైద్యం, కరంటు, వ్యవసాయం, ఉపాధి రంగాలలో గణనీయమైన ప్రగతి సాధించామన్నారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ నంబర్ వన్ గా నిలిచిందన్నారు. కేసీఆర్ నాయకత్వం మూలంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని మరోసారి ఆశీర్వదించాలన్నారు. ఈ సమ్మేళనానికి వనపర్తి ఓటర్లు భారీగా పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమ్మె ప్రారంభం



నవ తెలంగాణ - ఆత్మకూర్

అమరచింత మండల కేంద్రంలో మండల తహసీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో ఆదివారం సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహంకాళి ప్రభాకర్ మాట్లాడుతూ.మున్సిపాలిటీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని పిఎఫ్ ,గ్రాడ్యుటి ఇవ్వాలని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు హరికృష్ణ, మహేందర్, తిప్పన్న, నాగమ్మ ,మాధవి, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి మేఘారెడ్డి ఆర్థిక సహాయం



నవ తెలంగాణ- రేవల్లి

ఎదుల మండల కేంద్రానికి చెందిన కేతిమలా మైబుస్ ఆదివారం మరణించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మాజీ ఎంపీపీ మేఘారెడ్డి స్థానిక కాంగ్రెస్ నేత సత్య శీలా రెడ్డి ద్వారా 5 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని బాధ్యత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు రమేష్ యాదవ్, గోపాల్ పెట్ మండల అధ్యక్షుడు జానకి రాముడు, యాదవ్ రైతు సంఘం అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, గ్రామ ఉపాధ్యక్షులు కురుమయ్య, గ్రామ సెక్రెటరీ మల్లేష్, ముదిరాజ్ ,గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధు రెడ్డి మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత



నవ తెలంగాణ- రేవల్లి

రేవల్లి మండలం చెన్నారం గ్రామానికి చెందిన మదుగం బక్కయ్య , భీంపావు, దేవమ్మ ఆదివారం తెల్లవారు జామున అనారోగ్యంతో మృతి చెందారు. గ్రామ సర్పంచ్ రమేష్,మాజీ ఎంపీటీసీ రాజు రెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారి అల్లుడు వంగూరు ప్రమోద్ రెడ్డి.బక్కయ్య ,భీంపావు మృతుల కుటుంబాలకు ప్రమోద్ రెడ్డి సంతాపం తెలిపారు. స్థానిక నాయకులతో మృతుల కుటుంబ సభ్యులకు దహన సంస్కరణలకు ఆర్థిక సహాయాన్ని ఇద్దరికీ 5000రూ. చొప్పున అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు మదుగం రాములు ,బత్తుల మద్దిలేటి, సత్తార్,డ్రైవర్ సుల్తాన్, బంకల రాములు ,భీంపావు ఈశ్వరయ్య, బంకల రాములు, బండారు కుర్మయ్య , సుధాకర్, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు బీఆర్ఎస్ కార్యకర్త మృతి



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని అజ్జకోలు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త ఎరుకలి విష్ణు ప్రమాదవశాత్తు శనివారం మృతి చెందినట్లు జడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ తెలిపారు.ఆదివారం కుటుంబాన్ని పరామర్శించి భౌతిక కాయానికి పూలమాలలు వేసి సంతాపం తెలిపారు. దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సహకారంతో తొందరలో విష్ణు కుటుంబ సభ్యులకు రైతు భీమా నుండి వచ్చే ఐదు లక్షల రూపాయలను అందజేస్తామని సూచించారు. అనంతరం ఐదు వేల రూపాయలను అర్థిక సహాయం చేసినట్లు వెల్లడించారు.వీరి వెంట సీనియర్ నాయకులు బుచ్చన్న, మండల ఉపాధ్యక్షులు కరుణాకర్ రెడ్డి,నాయకులు బోయిని శ్రీను,శాంత మూర్తి,బ్రహ్మయ్య, చింతకాయల శ్రీను, మల్లేష్,జయచందర్, నారాయణ తదితరులు ఉన్నారు.

రెండు నెలలు కష్టపడితే అధికారం మనదే

నవతెలంగాణ - మహమ్మదాబాద్

రెండు నెలలు ప్రతి కార్యకర్త కష్టపడితే అధికారం మనదే అని వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు పరిగి మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అంతకుముందు పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ కార్డుల విస్తృత ప్రచారంలో భాగంగా సంగాయపల్లి, బాపనుకుంట తండా, సంగాయపల్లి తాండ లలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ కార్డుల గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇటీవల ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలు తప్పకుండా అమలు చేయడం జరుగుతుందని అని తెలిపారు. పెళ్లయిన ప్రతి మహిళలకు, రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 500 రూపాయలకే సిలిండర్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు, రాష్ట్రంలో మహిళలు ఎక్కడికైనా బస్సులో ప్రయాణం చేయాలంటే ఉచితంగా ప్రయాణం, రైతులకు రైతు భరోసా కింద 15 వేల రూపాయలు, చదువుకునే విద్యార్థులకు యువ వికాసం కింద ఐదు లక్షల క్రెడిట్ కార్డులు కూడా ఇవ్వడం జరుగుతుంది, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్ల కింద 5 లక్షల రూపాయలు బతకాలని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పథకాలు అన్ని అమలు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేం నారాయణ, డిసిసి ఉపాధ్యక్షులు కమతం విష్ణువర్ధన్ రెడ్డి, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈ రాములు,గండీడ్ మండల పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాచారం రాఘవేందర్ రెడ్డి, వేన్నాచేడ్ సర్పంచ్ పుల్లారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు పవన్, నరసింహారెడ్డి, ఈసా,బాల ముకుందం, విష్ణువర్ధన్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి

- మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ధర్నాలో నాయకులు

నవతెలంగాణ - వనపర్తి

తెలంగాణ మున్సిపల్ కార్మికులు, ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వనపర్తి మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆదివారం మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా చేశారు. ఈ ధర్నా ను ఉద్దేశించి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు ప్రసంగిస్తూ అక్టోబర్ 9న మున్సిపల్ కార్మిక సంఘం సిఐటియు నాయకత్వంతో రాష్ట్ర ప్రభుత్వం చేసే చర్చల్లో కార్మికుల సమస్యలు సానుకూలంగా స్పందించి, పరిష్కరించాలన్నారు. సానుకూలంగా స్పందించిన పక్షంలో అక్టోబర్ 10 నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్లనున్నట్లు తెలిపారు. మున్సిపల్ కాంట్రాక్టు- ఔట్సోర్సింగ్- ఎన్ .ఎం.ఆర్ తదితర కార్మికులందరినీ రెగ్యులరైజ్ చేయాలన్నారు. ఐఆర్ మున్సిపల్ కార్మికులకు వర్తింపజేయాలన్నారు. వేతనం 21,000 ఇవ్వాలని, కేటగిరి వారిగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలన్నారు. మున్సిపల్ కార్మికులకు అన్ని కార్మిక చట్టాలు వర్తింపజేయాలన్నారు. భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో మున్సిపల్ కార్మికులను సభ్యులుగా చేర్చుకొని సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్



వర్కర్స్ , ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏం. చంద్రయ్య మాట్లాడుతూ ప్రమాదాల్లో మరణిస్తున్న కార్మికులకు 25 లక్షలు ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశ పెట్టాలన్నారు. దహన సంస్కారాలకు 30000 ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 10 లక్షలు ఇవ్వాలన్నారు. వారసులకు ఉద్యోగం ఇవ్వాలని, వారసులు లేని వారికి 15 లక్షలు రిటర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు యాదగిరి, పట్టణ అధ్యక్షులు గడ్డం కురుమయ్య, నాయకులు బాలు, శాంతయ్య, నరేష్, కృష్ణయ్య ,వెంకటమ్మ ,చిట్టెమ్మ, భగవంతు, లక్ష్మయ్య, నాగరాజు, కొండయ్య, కృష్ణయ్య, పరమేశ్వర్ తదితరులు శానిటేషన్ వాటర్ వర్కర్స్, ఎలక్ట్రికల్ తదితర విభాగాల కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

బతుకమ్మ చీరల పంపిణీ

నవ తెలంగాణ- రేవల్లి

వనపర్తి జిల్లా రేవల్లి మండలం నాగపూర్ గ్రామంలో, ఆదివారం బతుకమ్మ చీరల పంపిణీ గ్రామపంచాయతీ యందు సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్ చేతుల మీదుగా మహిళలకు పంపిణీ అందజేశారు. అనంతరం సర్పంచ్ భర్త శ్రీనివాస్ మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయంలో బతుకమ్మ పండుగ అతి ముఖ్యమైనది అన్నారు. అదే విధంగానే ఈ సంవత్సరం కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగకు చీరాల పంపిణీ ప్రారంభించినదని అన్నారు. ఇది ప్రేమతో పెడుతున్న కానుక పేద ఇంటి ఆడబిడ్డలకు ఇంటి పెద్దన్నగా కెసిఆర్ అందిస్తున్నారని, ప్రభుత్వం ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత దసరా బతుకమ్మ పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారని ఈ సందర్భంగా ఆడపడుచులకు బతుకమ్మ పండుగ సందర్భంగా చీరల పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈసారి సరికొత్తగా 17 రంగులు, 17 డిజైన్లతో కలిపి మొత్తం 289 వర్ణాల్లో సరికొత్తగా చీరలు రూపొందించారని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ చంద్రశేఖర్



మరియు ఉపసర్పంచ్ సునీత, బుక్కు కీపర్ శేఖర్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

ఏడో రోజుకు చేరిన రెవెన్యూ దీక్షలు



నవ తెలంగాణ- ఆత్మకూరు.

ఆత్మకూరు పట్టణంలో గాంధీ చౌక్ నందు రెవెన్యూ డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఏడో రోజు దీక్షలు కొనసాగాయి. . ఇట్టి దీక్షకు కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ నందు మనోహరం నిర్వహించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యే దివంగత కొత్తకోట దయాకర్ రెడ్డి సతీమణి సీతా దయాకర్ మాట్లాడుతూ.. గతంలో అమరచింత నియోజకవర్గము నుండి దయాకర్ రెడ్డి ,ప్రాతినిధ్య వహించారు ,వారికి అన్ని తెలుసు అని గుర్తు చేశారు. ప్రతి పట్టణాలు అభివృద్ధి ఉంటాయి, కానీ ఇక్కడ వెనుక బడటం దురదృష్టకరమని అన్నారు. గతంలో కంటే ఉనికి కోల్పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు సంవత్సరాల నుంచి చేస్తున్న ఇట్టి ఆందోళనకు ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రెవెన్యూ డివిజన్ ప్రకటన విడుదల చేయాలని కోరారు, లేదంటే త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని రెవెన్యూ డివిజన్ ప్రకటిస్తుందని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో సీతా దయాకర్ కుమారుడు సిద్ధార్థ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి ,మండల అధ్యక్షులు పరమేష్, పట్టణ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాసులు ,మాజీ అధ్యక్షులు రహమతుల్లా, రామలక్ష్మారెడ్డి, గాలి పంపు శ్రీనివాసులు, కతేపల్లి దోమ శ్రీనివాస్ రెడ్డి,జబ్బార్,విజయలక్ష్మి, వినయ్ కుమార్ రెడ్డి, మొబైల్ ఖాజా, వివిధ కాంగ్రెస్ నాయకులు, రెవెన్యూ డివిజన్ సాధన సమితి సభ్యులు పాల్గొన్నారు.

చీరల పంపిణీ

వంగూరు : మండల కేంద్రంతో పాటు 27 గ్రామపంచాయతీలలో మహిళలకు దసరా కానుకగా చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ అక్కి లావణ్య మాట్లాడుతూ ఈరోజుల్లో సొంత వాళ్ల కూడా బట్టలు ఇప్పియని సమయంలో కేసీఆర్ మేనమామ వలే మహిళలకు దసరా కానుకగా చీరల పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నర్మదా ఎంపీటీసీ రమేష్ గౌడ్ సింగిల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి జిల్లా కోఆప్షన్ సభ్యులు హమీద్ టిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు గణేష్ రావు హరినాథ్ రాజా రంగారావు కొమ్ము లక్ష్మయ్య ఎల్లా గౌడ్ పాల్గొన్నారు.

ఒకే కుటుంబంలో విషాద ఛాయలు

- తండ్రి చనిపోయిన మరుసటి రోజే కూతురు..
- ఆర్థిక ఇబ్బందులే...ఆదుకోలేకపోయాయి
- దిగ్భ్రాంతికి లోనైన కాలనీ వాసులు..
- కుటుంబాన్ని ఆదుకోవలంటూ వేడుకోలు

నవతెలంగాణ - మదనాపురం

ఒకే కుటుంబంలో తండ్రి,కూతురు చనిపోవడంతో విషాద ఛాయలు అలుముకున్నాయి.మదనాపురం మండలం లోని దుప్పల్లి గ్రామానికి చెందిన హరిజన్ తిరుమల్ రావ్ (50)సంవత్సరాల వ్యక్తి ఆయన భార్య కుర్మమ్మతో పాటు ఇద్దరు కూతుర్లు కూలీ పని చేస్తూ జీవనాన్ని సాగిస్తుండేవారు.గత సంవత్సరంన్నర క్రిందట వారి పెద్దకూతురును పక్కలే ఉన్న బాలరాజుకు ఇచ్చి వివాహం జరిపించారు.ఇటీవల అనారోగ్య బారిన పడ్డ తిర్మల్ రావుకి ఆయన భార్య కూలీ పని చేస్తూ ఆసుపత్రిలో వైద్యం చేయించి,కుటుంబ జీవనాన్ని సాగిస్తుండే.అయితే మంచానికే పరిమితమైన ఆమె భర్త శుక్రవారం మృతి చెందాడు.



కాన్పు కోసం వెళ్లి ఒక్కరోజులోనే అనంత లోకానికి

అదే సమయంలో వారి పెద్దకూతురు అయిన ప్రత్యూష 20 సంవత్సరాలు కాన్పు కోసమని వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి డెలివరీ అయ్యింది.కూతురు పుట్టిన సంతోషాన్ని చూడకముందే అనేక ఇబ్బందులతో ఆవేదన పడ్డ ప్రత్యూషను మహబూబ్ నగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడ సైతం డాక్టర్లు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి పంపించారు. రెండు రోజులుగా రకరకాల చికిత్సలతో గోస పడ్డ ప్రత్యూష తన తండ్రీ చనిపోయిన మరుసటి రోజు శనివారం ఉదయం చనిపోయి యావత్తు గ్రామాన్ని సైతం కలచివేసింది.



ఆర్థిక ఇబ్బందులే... ఆరాటంలోకి నెట్టేశాయి.

పూరి గుడిసెల్లో బ్రతుకుతున్న వారి జీవన శైలికి ఆర్థిక ఇబ్బందులే ఆరాటం కలిగించాయని కాలనీ వాసులు అంటున్నారు. కొంతైనా ఆర్థికంగా ఉన్నా... తండ్రితో పాటు కూతురు బ్రతికేదంటున్నారు. రకరకాల ఇబ్బందులతో తిరుమలరావ్ కుటుంబాన్ని గడిపేవాడని,అలాంటి బాధలు పగ వాళ్ళకి కూడా రావద్దని ఆకాంక్షిస్తూ రైళ్ళలో,దేవాలయాల దగ్గర డబ్బుల కోసం అర్థించేవాడని పేర్కొంటున్నారు.నిరుపేద కుటుంబీకులైన వారి విధానాన్ని భగవంతుడు ఎత్తుకెళ్లి కుటుంబానికి రోదనలు మిగిల్చాడని వాపోతున్నారు.ఇంత జరిగిన నాయకులు సైతం కనీసం కనుమేర కూడా చూడలేదు. నిజాయితీగా నిజ జీవితాన్ని గడుపుతున్న ఆ నిరుపేద కుటుంబానికి అందరి ఆశీసులు చూపి,ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతున్నారు.

అర్హులైన వారికి దళిత బంధు ఇవ్వాలని దళితులు నిరసన

- దళిత బందు - దారిమళ్ళింత

నవతెంగాణ -రేవల్లి

వనపర్తి జిల్లా గోపాల్ పేట్ మండల కేంద్రంలో ఆదివారం ప్రధాన రోడ్డుపైన సుమారు 2000 మంది పైన దళిత బంధు అర్హులైన వారికి ఇవ్వకుండా, బీఆర్ఎస్ పార్టీలో ఉన్న 16 మంది నాయకులకు బీసీ బంధు ఇచ్చారని, ఇచ్చిన వాటిని రద్దుచేసి, అర్హులైన వారికి దళిత బంధు ఇవ్వాలని దళితులు నిరసన తెలిపారు. కెసిఆర్ దళితుల ఆర్థిక అభివృద్ధి కోసమే దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టినట్లు చెబుతున్నప్పటికీ, స్థానిక పాలకులు, అధికారులు అర్హులైన నిరుపేద దళితులను ఎందుకు ఎంపిక చేయడం లేదని ప్రశ్నించారు. స్వార్థపూరితంగా అధికార బలం



చూపించుకొని అర్హులకు అన్యాయం చేస్తున్నారని, వనపర్తి నియోజకవర్గంలో గోపాల్ పేట్ మండల ప్రజలు ఎమ్మెల్యే కు ఈ 16 మంది ఓట్లు వేస్తే ఎమ్మెల్యే గెలిచాడా! దళితులు వేస్తే గెలవలేదా? రేక్కాడితే కానీ డొక్కాడని కడుపు నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న దళిత బంధు పథకాన్ని అందించకుండా పలుకుబడి ఉండి ఆర్థికంగా ఉన్న వారికి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయడం తగదని గోపాలపేట మండల ప్రజలు తెలిపారు.ఇప్పటి వరకు అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూములు కేటాయించలేదని ధర్నాలు చేశారు. ప్రస్తుతం దళిత బంధం పైన గోపాలపేట ప్రజలు నిరసనలు చేస్తున్నారు.

దళిత బంధు కోసం గంటలు తరబడి దరఖాస్తులు చేసుకున్నప్పటికి..

అర్హులైన దళిత బంధు కోసం, దళితుల వివరాల కోసం, రేషన్ కార్డు, కులం, ఆదాయం సర్టిఫికెట్, ఆధార్ కార్డ్ జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ చెప్పి ఇంటర్నెట్ల ముందు గంటలు తరబడి నిలబెట్టారు. చేసిన దరఖాస్తులు చివరికి బీఆర్ఎస్ పార్టీ నాయకులకి దక్కిందన్నమాట " అని దళిత బంధు దక్కని గోపాలపేట గ్రామ దళితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నవతెలంగాణ
నాగర్ కర్నూల్
సోమవారం | అక్టోబర్ 09, 2023 | www.navatelangana.com

నిరుద్యోగ యువతను నమ్మించి మోసం

కల్వకుర్తి : ఉద్యోగాల పేరుతో నిరుద్యోగ యువతను సీఎం కేసీఆర్ నమ్మించి మోసం చేశారని బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ తాలూకా అధ్యక్షులు రాజేందర్ అన్నారు. పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు ఆదివారం నిరుద్యోగ దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూప్-1 పరీక్ష విషయంలో వాదులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు సదానందం గౌడ్, కానుగుల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐమాక్స్ లైట్లు ఏర్పాటు

కోడేరు : మండల కేంద్రంలోని గురుకుల బాలికల హాస్టల్‌లో గత కొన్ని నెలలుగా ఐమాక్స్ లైట్లు లేకపోవడంతో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూ రెడ్డి రఘువర్ధన్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో వారు స్పందిస్తూ సర్పంచ్ వెంకటస్వామి, నడింపల్లి చంద్రశేఖర్ రెడ్డిలను ఐమాక్స్ లైట్లను ఏర్పాటు చేయమని ఆదేశించారు. వారు వెంటనే కాలేజీలో వృధాగా ఉన్న ఐమాక్స్ లైట్లను గురుకుల పాఠశాలలో ఎస్ఎఫ్ఐ విద్యార్థుల చేత ఏర్పాటు చేయించారు. దీంతో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు బీఆర్ఎస్ నాయకులను అభినందించారు.

తెలుగింటి ఆడపడుచులకు సీఎం పెద్దన్న

పెద్దకొత్తపల్లి : తెలుగింటి ఆడపడుచులకు సీఎం కేసీఆర్ ఆత్మబంధువు అని ఆ ఇంటికి పెద్దన్న అని, అందుకోసమే దసరా కానుకగా ఆడపడుచులకు ప్రతి సంవత్సరం చీరలు పంపిణీ చేస్తున్నారని యాపట్ల ఉపసర్పంచ్ పబ్బతి అజయ్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని యాపట్ల గ్రామంలో ఉపసర్పంచ్, కో-ఆప్షన్ నెంబర్ జహంగీర్, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు మహిళలకు బతకమ్మ చీరల పంపిణీ చేశారు. కార్యక్రమంలో మా పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, డీలర్ రాజయ్య శెట్టి, పరమేష్ గౌడ్, వెంకట్ గౌడ్, అంజి, సుల్తాన్, రమేష్ పాల్గొన్నారు.

వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే



ఉప్పునుంతల : మండలం గట్టుకాడిపల్లి గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ నాయకులతో సమావేశం నిర్వహించి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని, అధికార పార్టీ మోసపూరిత హామీలను నమ్మవద్దని పార్టీ నాయకులకు వివరించారు. అలాగే నాయకులకు మేమున్నామని మనోధైర్యం చెప్పి రాబోయే రోజుల్లో అధికారంలో రాగానే కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ డిక్లరేషన్ చేసిన 6 గ్యారెంటీ స్కీమ్స్, కాంగ్రెస్ గ్యారంటీ కార్డ్, మహాలక్ష్మి, మహిళలకు ప్రతీనెల రూ.2,500, గ్యాస్ సిలిండర్ 500, ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసా, రూ.15వేలు పెట్టుబడి సాయం, కౌలు రైతులకు వర్తింపు, రూ.12వేలు రైతు కూలీలకు సాయం, వరి పంటకు రూ.500 బోనస్, గృహజ్యోతి, ప్రతీ ఇంటికీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ళు, ఇళ్ళు లేని వారికి ఇంటి స్థలం, రూ.5లక్షలు, ఉద్యమకారులకు 250 గజాల స్థలం, యువ వికాసం, విద్యార్థులకు 5లక్షల విద్యా బరోసా కార్డు, తెలంగాణ ఇంటర్నేషల్ స్కూల్స్, చేయూత, రూ.4వేలు నెలవారి పింఛను, 10లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ భీమ, అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ యాదవ్, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వేల్టూరి రేనయ్య, మండల బీసీసెల్ అధ్యక్షుడు మడ్డి తీర్పతయ్య గౌడ్, ఎస్సీసెల్ అధ్యక్షుడు శ్రీను, యూత్ నాయకుడు శేఖర్ గౌడ్, పర్వతాలు, భాస్కర్, నిరంజన్, వెంకటయ్య ఆంజనేయులు, శ్రీను గౌడ్, భాస్కర్ రెడ్డి, రామకృష్ణ జంగయ్య, భూశయ్య, లక్ష్మయ్య, నిరంజన్ పాల్గొన్నారు.

జార్ క్రికెట్ లీగ్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



ఊరుకొండ : జడ్చర్ల పట్టణంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుద్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించే జార్ క్రికెట్ లీగ్ వాల్ పోస్టర్‌ను మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి తమ తమ క్రికెట్ జట్ల పేర్లను నమోదు చేసుకోవాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్ముగోని వెంకటయ్య గౌడ్ తెలిపారు. అనంతరం కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకటయ్య గౌడ్‌ను, బీసీసెల్ మండల అధ్యక్షులు దయ్యాల యాదయ్యను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కుడుముల తిరుపతిరెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సత్యం రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీరస్వామి, నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ జంగయ్య, గోపీనాయక్, రమేష్ నాయక్, దుబ్బ యాదయ్య, టౌన్ ప్రెసిడెంట్ ఆరిఫ్, జడ్చర్ల నియోజకవర్గ అసెంబ్లీ సెక్రటరీ శ్రీనివాస్ యాదవ్, బంగారయ్య, సేవాదళ్ జిల్లా జనరల్ సెక్రెటరీ యాదయ్య, సేవాదళ్ మండల అధ్యక్షులు పోలే గణేష్, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, రఫీ, నాగేష్, ఆకుల దయాకర్, ఆంజనేయులు, మధు, మాదారం మధు స్వామి, రమేష్ పాల్గొన్నారు.

కొల్లాపూర్ అభివృద్ధి చెందాలంటే టీడీపీ గెలవాలి

పెద్దకొత్తపల్లి : కొల్లాపూర్ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కొల్లాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి పగడాల శ్రీనివాసులు అన్నారు. టీడీపీ హయాంలోనే కొల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధి చెందిందన్నారు. కొల్లాపూర్ నియోజకవరం పెద్దకొత్తపల్లి మండల పరిధిలోని ముష్టిపల్లి, నక్కలపల్లి, సంజీవపూర్, పరమాండ్లపల్లి, గ్రామాలలో తెలుగుదేశం పార్టీ గడపగడపకు కార్యక్రమంలో భాగంగా ప్రజలను కలుస్తూ టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి కరపత్రాలను ప్రజలకు అందజేశారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు మైబూస్, కోడేరు మండల అధ్యక్షుడు రామకృష్ణ, పెంట్లవెల్లి మండల అధ్యక్షులు స్వామి, మండల నాయకులు కొనమోని సత్యనారాయణ, బాబు బషీరుద్దీన్, చంద్రబోస్‌రెడ్డి, నాగశేషి పాల్గొన్నారు.

11న బీసీల ఆత్మీయ సమ్మేళనం



వంగూరు : ఈనెల 11న వంగూరు గేటు వైవి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే బీసీల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్ యాదవ్, బీసీ మండల కమిటీ అధ్యక్షులు జువ్వ కృష్ణయ్య కోరారు. మండల కేంద్రంలో ఆదివారం బీసీ ఆత్మీయ సమ్మేళనం కరపత్రాన్ని బీసీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకతీతంగా ప్రజా ప్రతినిధులు నాయకులు కుల సంఘాల ప్రతినిధులతో పాటు బీసీ సోదరులందరూ బీసీల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ రాబోతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీసీ మండల కమిటీ ప్రధాన కార్యదర్శి పుల్లయ్య యాదవ్, జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు లాలు యాదవ్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు క్యామ మల్లయ్య, బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవోలు వెంకటేష్, రజక సంఘం జిల్లా నాయకులు అంకు సురేందర్, బీసీ సంఘం జిల్లా నాయకులు బాదమోని బాలసామి గౌడ్, బీసీ సంఘం కుల సంఘాల మండల నాయకులు ఎల్లా గౌడ్, గెలవయ్య గౌడ్, పిట్టల రమేష్, సత్తయ్య, తాండోజు బుచ్చయ్య, సుంకర్ శెట్టి, సురేష్, చింతపల్లి దశరథం, లట్టుపల్లి సాయిలు, గెలవయ్య యాదవ్ పాల్గొన్నారు.

చంద్రకాంత్‌కు ఘన సన్మానం



తిమ్మాజిపేట : మండలంలోని మరికల్ గ్రామానికి చెందిన చంద్రకాంత్ కాని స్టేబుల్ ఎంపిక కావడంతో స్వేరో ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఆదివారం శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్వేరో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు గిద్ద విజయ్ మాట్లాడుతూ సమాజ మార్పు స్వేరు నెట్వర్క్‌తో మాత్రమే సాధ్యమని ఆకాశమే హద్దుగా ప్రవహిస్తున్న స్వేరో రాష్ట్రంలో గతంలో నిర్వహించిన పలు రకాల ఉద్యోగాల పరీక్ష ఫలితాలు వెలువడిన ఫలితాలలో స్వేరోస్ విద్యార్థులే ముందంజలో పలు రకాల ఉద్యోగాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హనుమంతు, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గిద్ద బాలయ్య, మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్ మశపద్మ, లక్ష్మయ్య జోగు వెంకటయ్య, శ్రావణ్ కుమార్, గిద్ద వెంకటేష్, వేముల దశరథం, వార్డు మెంబర్ చంద్రయ్య యువత పాల్గొన్నారు.

సుస్థిర పాలన ఉంటేనే అభివృద్ధి సాధ్యం: ఎమ్మెల్యే



అచ్చంపేట రూరల్ : సుస్థిర పాలన, సుస్థిర ప్రభుత్వం ఉంటేనే రాష్ట్ర, దేశ అభివృద్ధి సాధ్యమవు తుందనీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అచ్చంపేట నియోజకవర్గ వ్యాప్తంగా 400 అంగన్వాడి కేంద్రాలకు 4 కుర్చీలు, ఒక టేబుల్ చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీలకు తెలంగాణ ప్రభుత్వం మధ్యాహ్న భోజనం, ఇతర సౌకర్యాలను కల్పిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అంగన్వాడీ టీచర్లు, సిబ్బందికి జీతభత్యాలు సీఎం కేసీఆర్ పెంచారని, వారి బాగోగులను పట్టించుకున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు మనోహర్, మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అరుణ, పదర రాంబాబు నాయక్, సీడీపీఓ దమయంతి, లక్ష్మి, అంగన్వాడీ టీచర్లు సిబ్బంది, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌దే

- ఎమ్మెల్యే చర్లకోల లక్ష్మారెడ్డి
- మండలంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

నవతెలంగాణ-ఊరుకొండ

గత తొమ్మిది సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని ఎమ్మెల్యే చర్లకోల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం ఊరుకొండ మండలంలోని బొమ్మరాసిపల్లి, జగబోయినపల్లి,



ముచ్చర్లపల్లి, గుడిగానిపల్లి గ్రామాలలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించి, నూతన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. చేయలేని ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందని గుర్తు చేశారు. మండలంలోని బొమ్మరసిపల్లి గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి స్థానిక ప్రజాప్రతినిధులతో కలసి శంకుస్థాపన, జగబోయినపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించబోయే ముదిరాజ్ భవనానికి శంకుస్థాపన, యాదవ సంఘ భవనం, గ్రామంలోని పలు సీసీ రోడ్లను స్థానిక ప్రజాప్రతినిధులతో కలసి ప్రారంభించారు. ముచ్చర్లపల్లి గ్రామంలో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనాన్ని స్థానిక ప్రజాప్రతినిధులతో కలసి ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రం లో 1500 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నిర్మించిన గోదాంను, గుడిగానిపల్లి గ్రామంలో సీసీ రోడ్లు, స్మశాన వాటిక ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్పర్సన్ శాంతకుమారి రవీందర్, ఎంపీపీ రాధా జంగయ్య, వైస్ ఎంపీపీ అరుణ్ రెడ్డి, మండల అధ్యక్షుడు వీరారెడ్డి, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచ్లు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు మధ్యాహ్న భోజన కార్మికుల వినతి..

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో పని చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆదివారం మండల కేంద్రానికి విచ్చేసిన ఎమ్మెల్యే చర్లకోల లక్ష్మారెడ్డికి పెండింగ్ బిల్లులు మంజూరు చేసి న్యాయమైన డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని మధ్యాహ్న భోజన కార్మికులు అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను, న్యాయమైన డిమాండ్లను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మధ్యా హ్న భోజన కార్మికులు నిర్మల, అనురాధ, వెంకటమ్మ, కృష్ణమ్మ, స్రవంతి, కవిత, నిరంజన్ బి, మాధవి, రేష్మ మల్లీశ్వరి, జలజ, పద్మ పాల్గొన్నారు.



వంటా-వార్పుతో ఆశా వర్కర్ల నిరసన

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని అంబేద్కర్ చేరస్తాలో ఆశా వర్కర్లు నిరవధిక సమ్మెలో భాగంగా వంటా-వార్పు చేసి నిరసన వ్యక్తం చేశారు. ఆశా వర్కర్లు చేపట్టిన సమ్మె ఆదివారానికి 14వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జిల్లా ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు కళావతమ్మ మాట్లాడుతూ తమ న్యాయమైన పరిష్కరించాలం టూ 14రోజులుగా నిరవధిక సమ్మె చేపట్టామన్నారు. కానీ ప్రభుత్వానికి మాత్రం నిరవధిక సమ్మె కనిపించకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఇంటలిజెన్స్, సీబీఐ ద్వారా సమాచారం తెప్పించుకొని కూడా ఆశా వర్కర్లపై మొండి వైఖరిని ప్రదర్శించడం ప్రభుత్వానికి సరైన పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా స్పందించి తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని అంబేదర్ చౌరస్తాలో ఆశ వర్కర్ల చేపట్టిన నిరవధిక సమ్మెకు మండలం ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, మాజీ ఎంపీటీసీ దండు నరసింహులు సంపూర్ణ మద్దతును తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్, సింగిల్ విండో చైర్మన్ బి.శ్రీనివాస్ యాదవ్, గంట్రావుపల్లి సర్పంచ్ పగడాల చిన్నయ్య, వెన్నచర్ల ఉప సర్పంచ్ గడ్డిగోపుల పర్వతాలు, మారేడుమాన్‌దిన్నే మాజీ సర్పంచ్ అరవింద్, మాజీ ఎంపీటీసీ బాలు నాయక్, కాంగ్రెస్ నాయకులు భీరం సుదర్శన్ రెడ్డి, మర్రికల్ ఉప సర్పంచ్ బొల్లె జగన్, మండల పీహెచ్‌సీ అధ్యక్షురాలు రాణి, మండల ఆశా వర్కర్స్ లలితమ్మ, కరుణ, అసలీ, అన్నపూర్ణ, రేణమ్మ, లింగమ్మ పద్మ రోజా, శారద, లక్ష్మీ, వనజ, శకుంతల, హసీనా, అనిత, శివమ్మ, భాగ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముచ్చపోతు శంకర్, మల్లేష్, బైని బాబు పాల్గొన్నారు.







ఊరుకొండ : గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల కోసం ప్రతినిత్యం తమ వంతు సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలకు న్యాయం చేయాలని ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు ప్రభావతి, మండల కార్యదర్శి నర్మదలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఆశ కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 14వ రోజు సమ్మెలో భాగంగా వంటా-వార్పుతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఊరుకొండ మండల ఆశా కార్యకర్తలు ప్రభావతి, నర్మద, జంగమ్మ, పద్మ, నిర్మల, పుష్ప, జంగమ్మ, వెంకటమ్మ, రాణి, నాగమణి, సరస్వతి, సుజాత, చంద్రకళ, జానకమ్మ, రాధ, బాలమణి, మణెమ్మ, భాగ్యలక్ష్మి, భాగ్య, అమృత, చెన్నమ్మ, మంజుల పాల్గొన్నారు.

తెలకపల్లి : ఆశా కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిలి రామయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత 14రోజుల నుంచి సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న ఆశా కార్యకర్తల సమ్మె మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు ఆదివారం వారు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఆశ వర్కర్ యూనియన్ నాయకురాలు బాలమణి, శకుంతల, చంద్రకళ, సువర్ణ, నాగలక్ష్మి, వరలక్ష్మి లక్ష్మి, శోభ, గౌరమ్మ, జయశ్రీ, వెంకటమ్మ, అనురాధ, కృష్ణవేణి పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ ద్వారా ఆరోగ్యంతో పాటు బంగారు భవిష్యత్

- అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సోలపోగుల స్వాములు



నవతెలంగాణ-అచ్చంపేట

అథ్లెటిక్స్ ద్వారా ఆరోగ్యంతో పాటు బంగారు భవిష్యత్ సొంతం అవుతుందని అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సోలపోగుల స్వాములు అన్నారు. ఈ నెల 26, 27 తేదీల లో సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరగబోయే 38వ తెలంగాణ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్స్ కొరకై ఆదివారం పట్టణంలోని స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల మైదానంలో నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వ హించారు. జిల్లా నలుమూలల నుంచి దాదాపు 200 వందల మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలను స్థానిక ఎస్సై గోవర్ధన్, స్థానిక కళాశాల ప్రిన్సిపల్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన క్రీడాకారులనుద్దేశించి మాట్లాడుతూ అథ్లెటిక్స్ ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మాన సిక ఆరోగ్యం సిద్ధించడమే గాక ఒక క్రీడాకారుడిగా సంపూర్ణ మూర్తిమత్వం లభిస్తుంది. అంతేగాక భవిష్యత్తులో మనం అను కున్న లక్ష్యాన్ని చేరుకునే సువర్ణ అవకాశం అథ్లెటిక్స్ ద్వారా సాధ్యమవుతుంది. క్రీడాకారులు ఉత్తమ ప్రదర్శనతో అన్ని విభా గాల్లో బాగా రాణించి జిల్లా యొక్క కీర్తి ప్రతిష్టలు రెట్టింపు చేస్తూ రాష్ట్రస్థాయిలో మన జిల్లాకు ఛాంపియన్షిప్ తీసుకురావా లని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ గోవర్ధన్, ప్రిన్సిపాల్ రాములు, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు, సంయుక్త కార్యదర్శి పరశురాముడు, విజయ్ కుమార్, బిక్షపతి, హైమావతి పీఈటీలు భారతి, రమేష్, మనోహర్, సుభాషిణి, నారాయణ, శివ, సునీత, శ్యామ్, రాజేందర్, మల్లేష్, రాజు, అంజనేయులు, తల్లీదండ్రులు లింగయ్య శ్రీను, వెంకటయ్య, అంజనేయులు పాల్గొన్నారు.



పత్తికి రైతులను ఆదుకోవాలి



నవతెలంగాణ-అచ్చంపేట రూరల్

పత్తి రైతులకు క్వింటాలుకు రూ.11వేలు మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించి వారిని ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ అచ్చంపేట నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ మోపతయ్య డిమాండ్ చేశారు. ఆదివారం అచ్చంపేట మండలంలోని దేవుల తండా, మన్నెవారిపల్లి, గ్రామాలలో వ్యవసాయ పొలంలో పత్తి పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. వంటలు ఎలా ఉన్నాయని వారిని అడగగా ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా లేనందున వేసిన పంటలలో పూర్తి నష్టపోయామని, పెట్టుబడి రావడం లేదని రైతులు ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు ఎకరాలలో పత్తి వేస్తే కనీసం పెట్టుబడి, కూలీలకు సరిపోను గిట్టడం లేదని వారు తెలిపారు. అనంతరం మోపతయ్య వారికి మనోధైర్యం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రైతును రాజు చెయ్యడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని గొప్పలు చెప్పుకోవడమే తప్ప ఏనాడు రైతులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఇప్పటికైనా పత్తి రైతులకు మద్దతు ధర రూ. 11వేలు కల్పించి వారిని ఆదుకునే బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. వేసిన పంటలకు పెట్టుబడులు ఎల్లడం కష్టంగా ఉందన్నారు. రైతులు ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితి ఏర్పడిందని రైతుల ఆవేదనను అర్థం చేసుకొని ప్రభుత్వం ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పెబ్బేటి నిరంజన్, ఉప్పునుంతల మండల పార్టీ అధ్యక్షుడు కాశన్న సందూరి శీనయ్య ఆంజనేయులు, అశోక్, వీరయ్య, రైతులు అంజమ్మ, సత్రి, చిన్న అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని నిరసన



అచ్చంపేట రూరల్ : ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యలను పరిష్కరించాలని జిల్లా డీపీఎం కృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం అచ్చంపేట పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల శాంతియుత సమయంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఈ-పంచాయతీ టెక్నికల్ వింగ్ ఉద్యోగులు విధులు నిర్వహిస్తు న్న జిల్లాస్థాయిలో పనిచేస్తున్న జిల్లా ప్రాజెక్టు మేనేజర్లకు పే-స్కేల్ అమలు చేసి ఉద్యోగత భద్రత, ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు జూనియర్ అసిస్టెంట్ పే-స్కేల్ అమలు చేయాలని, మహిళా ఉద్యోగులందరికీ వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు కల్పించాలని కోరారు. జిల్లా స్థాయిలో పని చేస్తున్న జిల్లా ప్రాజెక్టు మేనేజర్లకు పే-స్కేల్ అమలుచేసి, ఉద్యోగ భద్రత కల్పించాలి. ఉద్యోగులందరికీ ఆరోగ్య బీమా, ఉద్యోగుల్లో ఎవరైనా మరణిస్తే వారి కటుం బంలో ఒకరికి కారుణ్య నియామకం కింద ఉద్యోగవకాశం కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కల్పించే అన్ని వసతులు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో అధ్యక్షులు హసన్, భారతి, శ్రీశైలం, రమేష్, గణేష్, చారగొండ నరేందర్ పాల్గొన్నారు.

నేడు పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ కార్యాలయ ముట్టడి

అలంపూర్ : గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం (జీఎంపీఎస్) ఆధ్వర్యంలో గొర్రెల పంపిణీకి సరిపడా నిధులు కేటాయించి, నగదు బదిలీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం హైదరాబాదులోని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ కార్యాలయాన్ని ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి జీకే. ఈదన్న ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రెండో విడుత గొర్రెల పంపిణీ ప్రారంభించినట్లు హడావిడీ చేసి అందరికీ గొర్రెలిస్తామని నమ్మించి రాష్ట్ర వ్యాప్తంగా 1 లక్ష 16వేల 370 మంది డీడీలు చెల్లించారని, ఇందులో కేవలం 27 వేల మందికి మాత్రమే గొర్రెల పంపిణీ చేశారని పేర్కొన్నారు. నాలుగు రోజుల క్రితం ప్రభుత్వం కేవలం 50కోట్లు మాత్రమే విడుదల చేసిందని, ఈ డబ్బులు 3వేల 800మందికి మాత్రమే సరిపోతాయని తెలిపారు. మిగిలిన 3.5లక్షల మంది లబ్దిదారులకు 6వేల కోట్ల నిధుల్ని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసి నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర పశుసంవర్ధక కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో గొల్ల కురుమలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే

నారాయణపేటటౌన్ : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం అని నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి అన్నారు. నారాయణపేట మండలంలోని పలుగ్రామాల్లో నూతనంగా గ్రామపంచాయతీ భవనాలకు భూమిపూజ, పలు అభివృద్ధి పనులకు నారాయణపేట ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. బండగొండ గ్రామంలో బీఆర్ఎస్ జెండా , రూ.15 లక్షలతో సీసీరోడ్డు, పాఠశాల భవనం, ప్రహరీలను ప్రారంభించారు.నూతన గ్రామ పంచాయితీ భవనం ప్రారంభోత్సవం, తిర్మలాపూర్‌లో పార్టీ జెం డా, బస్టాండ్ ప్రారంభం, మహిళ సమాఖ్య భవనానికి భూమిపూజ, మేక హనుమాన్ తండాలో పార్టీ జెండా, నూతన గ్రామ పంచాయితీ భవనానికి భూమిపూజ, కోటకొండలో పార్టీ జెండా , రూ.15 లక్షలతో ముదిరాజ్ భవన నిర్మాణానికి భూమిపూజా, అమ్మిరెడ్డిపల్లిలో పార్టీ జెండా, అప్పక్ పల్లిలో పార్టీ జెండా, నూతన గ్రామ పంచాయితీ భవనానికి భూమి పూజ, చిన్న జట్రంలో పార్టీ జెండా, గ్రామ పంచాయితీ భవనానికి భూమి పూజ, లక్ష్మీపూర్‌లో పార్టీ జెండా , వేంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద రూ.18 లక్షలతో కల్యాణ మండపానికి భూమిపూజ, బొయిన్ పల్లి లో పార్టీ జెండా, నూతన గ్రామ పంచాయితీ భవనానికి భూమిపూజ, బోయిన్ పల్లి తండాలో పార్టీ జెండా , నూతన గ్రామ పంచాయితీ భవనం ప్రారంభోత్సవం, అంత్వార్‌లో పార్టీ జెండా, నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ, లింగంపల్లిలో పార్టీ జెండా, పిల్లిగుండ్ల తండాలో పార్టీ జెండా, గ్రామ పంచాయితీ భవనం ప్రారంభోత్సవం, కొల్లంపల్లి గ్రామంలో పార్టీ జెండా, నూతన గ్రామ పంచాయతీ భవనానికి భూమి పూజ చేశారు. వందరగుట్ట తండా గ్రామ పంచాయతీలో పార్టీ జెండా ,నూతన గ్రామ పంచాయితీ భవనానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కోస్గి : మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో అభివృద్ధి పనులకు కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పది లక్షలతో జాంగ్ర కమ్యూనిటీ హాల్ అదనపు భవనం నిర్మాణం, లక్ష్మీ వెంకటేశ్వర శివసాయి అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్న దాన సత్రం, మల్లికార్జున స్వామి దేవాలయంలో అదనపు పనులు, కబ్రాస్తాన్ కాంపౌండ్ వాల్, చెక్ పోస్ట్ నుంచి బండ వరకు రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజలను చేపట్టారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. మహిళలలో ఆర్థిక అభివృద్ధిని పెంపొందించేందుకు ముఖ్యమంత్రి కొత్త పథకాలను రూపొందిస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతుల పక్షపాతిగా నిలిచిందని 24 గంటల విద్యుత్, రైతుబంధు, దళిత బంధు, కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ పథకాలను ఎందరికో అందించి ఆర్థిక చేయూతను అందించామని అన్నారు. అనంతరం సయ్యద్ పహాడ్ దర్గా నుంచి ఏటీకే ఫంక్షన్ హాల్ వరకు జరుగుతున్న రోడ్డు వెడల్పు పనులను పరిశీలించారు. పనులను వేగంగా చేపట్టాలని సంబోధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. గుండుమాల్ మండలంలోని పెద్ద చెరువులో ఎంపీపీ మధుకర్ రావు, జెడ్పీటీసీ ప్రకాష్ రెడ్డి, చేప పిల్లలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ డైరెక్టర్ ప్రతాపరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామకృష్ణ, మున్సిపాలిటీ అధ్యక్షులు మేకల రాజేష్, పీఏసీఎస్ చైర్మన్ భీమిరెడ్డి, కౌన్సిలర్లు బాలేష్, మాస్టర్ శ్రీనివాస్, కోడిగంటి హరి, వెంకట్ నర్సింహులు, హనుమంతు, మత్స్య శాఖ జిల్లా అధికారి రాణా ప్రతాప్, మత్స్య సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఆశాలకు ఫిక్స్డ్ వేతనం అమలు చేయాలి

అలంపూర్ : ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బీ. నరసింహ డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల నిరవధిక సమ్మె లో భాగంగా ఆదివారం అలంపూర్ మండల కేంద్రంలో ఆశా వర్కర్లు 14వ రోజు నినాదాలు చేస్తూ సమ్మె కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఎమ్మెల్యే లు, ఎంపీ లకు ప్రభుత్వం లక్షల రూపాయల్లో ఫిక్స్ వేతనం పెంచుకున్నారని, గత 20 సవత్సరాలుగా సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం నిర్వహి ంచనున్న ఛలో హైదరాబాద్ కార్యక్రమంలో ఆశా వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని కో రారు. ఈ కార్యక్ర మంలో ఆశా వర్కర్లు నాగేశ్వరమ్మ, చిట్టెమ్మ, ప్రమీల, భారతి, పద్మ, విజయమ్మ, లక్ష్మి, పద్మావతి, జయమ్మ, ఇమామ్ బీ, శివలింగమ్మలు పాల్గొన్నారు.





వంటావార్పు..

ఊట్కూర్ : మక్తల్ పట్టణంలో ని ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆశా వర్కర్లు ఆదివారం వంటా వార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరాజు మాట్లా డుతూ ఆశావర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరి ంచాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం అమలు చేయ కుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుం దని విమర్శించారు. ఆశా వర్కర్లకు విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలని, ఆశావర్కర్లకు హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. తక్షణమే ఆశా వర్కర్ల సమ స్యలు పరిష్కరించాలని , లేనిచో సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో. ఇందిరా, స్వప్న యశోద, అమీనా బేగం, గోవిం దమ్మసుజాత, అనురాధ, పార్వ తమ్మరసీదు బేగం, రేణుక, కవిత, అమృత, బాలమణి పాల్గొన్నారు.

చిత్తనూరు ఇథనాల కంపెనీని రద్దు చేయాలి మహాధర్నా

మరికల్ : మండలంలోని ఎగ్లాస్పూర్ గేటు వద్ద ఆదివారం కుల అసమానత నిర్మూలన పోరాట సమితి జాతీయ కన్వీనర్ బండారు లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఆదివారం మహాధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ జడ్జీ జస్టిస్ బీ. చంద్రకుమార్, రిటైర్డ్ హైకోర్టు జడ్జీ, రిటైర్డ్ ఐఏఎస్ చోలేటి ప్రభాకర్‌లు మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం వ్యవసాయ రైతులను,కూలీల, శ్రమజీవుల కష్టాలను చూడాలని కోరారు . పోరాడితేనే మనం అనుకున్నది సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి 35 గ్రామాల నుంచి 5000 మంది పైగా వివిధ గ్రామ ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని చుట్టుపక్కల గ్రామాలు రాంపురం గేట్, పర్దీపూర్ ,దమగ్నాపురం, ఎగ్లాస్పూర్ కన్మనూర్ చిత్తానూర్ జిన్నారం, 35 గ్రామాల నుంచి మహిళలు వివిధ గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు, పాల్గొని చిత్తనూరు ఇథనాల కంపెనీ రద్దు చేసే వరకు పోరాడుదామని అన్నారు. కంపెనీ వల్ల వచ్చే నష్టాలు గుర్చి ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలకు వివరించారు. పన్నెప్రాణులు చనిపోవడం వల్ల అధికారులు కంపెనీపై ఎలాంటి చర్య తీసుకోలేదని పలు రైతు సంఘాలు సభ కార్యక్రమంలో ఆవేదన వ్యక్తం చేశారు . ప్రజలను హాని కలిగించే కంపెనీ తమకు వద్దని సభాముఖంగా రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. రైతులపై కేసులు చేసిన, కంపెనీ రద్దయ్యేవరకు పోరాడుతామని, పలు ప్రజా సంఘాలు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్, బీఎస్పీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, అధ్యయన వేదిక ,కార్యవర్గ సభ్యులు, చిత్తనూర్ ఇత్తనాల వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు , మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



జిల్లా కమిటీ ఎన్నిక



నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలో తెలంగాణ వాల్మీకి బోయ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ వాల్మీకి బోయ సంఘాల జాయింట్ యాక్షన్ కన్వీనర్ గద్వాల వైండింగ్ రాములు, స్టీరింగ్ కమిటీ సభ్యులు లొట్టి శ్రీను(ఎల్.ఎస్), కండాక్టర్ వెంకట్రాములు, మక్తల్ బోయ రవికుమార్ సారథ్యంలో జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా చిన్న జట్రం బోయ తిరుమలయ్య మాజీ జెడ్పిటిసి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా నూతన అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. చిన్న జట్రం బోయ తిరుమలయ్య మాజీ జెడ్పీటీసీ మాట్లాడుతూ ప్రతి ఒక్క వాల్మీకి సోదరుని కలుపుకొని ఎస్టీలో జాబితాలో కలిపే వరకు కృషి చేస్తానని అన్నారు. ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పసుల నీరజ్ అడ్వకేట్ ఎంపీటీసీ ఉందే కోడ్ మాట్లాడుతూ అధ్యక్షుని సలహాను ఎల్లప్పుడు స్వీకరిస్తూ తూచా తప్పకుండా పాటిస్తానని తెలిపారు. లీగల్ అడ్వైజర్‌గా బోయ వెంకటరాజును ఎన్నుకున్నారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా అన్ని మండలాల నుంచి ముగ్గురిని ఎన్నుకున్నారు. నారాయణపేట మండలం నుంచి తిమ్మప్ప, డీలర్ బాలరాజ్, ఉట్కూర్ నుంచి రాములు, చంద్రప్ప, మక్తల్ నుంచి శివనారాయణ, తిరుపతయ్య, వెంకటేష్, మాగనూర్ నుంచి శంకర్, ఆంజనేయులు, కృష్ణ నుంచి శివశంకర్ నాయక్, ప్రతాప్, నర్వ నుంచి సుధీర్, ఉమాపతి, దామరగిద్ద నుంచి శివకుమార్, రాజు, మరికల్ నుంచి కన్మనూరు నరసింహ, ఇసుక బట్టి నరసింహ, చిత్తనూర్ కొండన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్ష, కార్యదర్శులను ఘనంగా శాలువాలతో సత్కరించారు. అనంతరం నూతన ఎన్నికైన సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బోయ లక్ష్మణ్, బోయ రమేష్, బొంబాయి హనుమంతు, బోయ శరణప్ప, సైకిల్ రాములు, చిన్నపొర్ల శ్రీనివాస్, యాదయ్య, చంద్రశేఖర్, మహేష్, గోపి, నందు, రాము, అశోక్, రమేష్ జూనియర్ కేసీఆర్, చిన్న జట్రం ఆనంద్, కేశవ్, వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.

యువత భవిష్యత్ నిర్వీర్యం

- సీపీఐ(ఎంఎల్)ప్రజాపంథా జిల్లా కార్యదర్శి బీ రాము

క్రిష్టా : దేశంలో 60 శాతం ఉన్న యువకుల భవిష్యత్‌ను ప్రభుత్వాలు ,పాలకులు నిర్వీర్యం చేస్తున్నారని సీపీఐ(ఎంఎల్)ప్రజాపంథా జిల్లా కార్యదర్శి బీ రాము విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలో పీవైఎల్ జిల్లా 6వ మహాసభలను ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఈశ్వర అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా ప్రగతిశీల యువజన సంఘం జెండావిష్కరణ చేసి ప్రారంభించారు. సీపీఐ(ఎంఎల్)ప్రజాపంథా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ దేశంలో సంపద కొందరు వ్యక్తుల దగ్గర గుట్టలుగా పోవుబడిందని అన్నారు. శ్రమజీవులు సంపద సృష్టిస్తే ఆ సంపద అనుభవించే హక్కు మాత్రం శ్రమజీవులకు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్పత్తి సాధనాలపై పెట్టుబడిదారులకే హక్కులు ఉన్నాయని, ప్రభుత్వాలు వారికి కొమ్ముకాస్తున్నాయని అన్నారు. దేశంలో ప్రజలను విభజించు పాలించు పద్ధతిలో పాలిస్తూ జలగలై ప్రజల రక్తాన్ని పీల్చుక తింటున్నారని ఆక్రోశం వెళ్లగక్కారు. భగత్ సింగ్, రాజు గురు, సుఖ్దేవ్, ఆజా చంద్రశేఖర్, అల్లూరి సీతారామరాజు లాంటి ఎందరో యువకి శోరాలు సైతం లెక్కచేయకుండా బ్రిటీష్ సంకెళ్ల నుంచి దేశ విముక్తి కోసం పోరాడి వీర మరణం పొందారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అలాంటి యువకిశోరాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని దేశ భవిష్యత్ కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కాశీనాథ్ ప్రగశీల యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ పాలకులు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. మెగా డీఎస్సీ ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యువతకు ఉద్యోగ అవకాశాలు సమకూర్చడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. పోరాటాలు చేయడంలో యువత ముందుండాలని అందుకు ప్రగశీల యువజన సంఘం అన్ని విధాలుగా మీకు అండగా ఉంటుందని పిలుపునిచ్చారు. ఏ సలీం సీపీఐ(ఎంఎల్)ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి, వక్తలుగా ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షులు ఎస్ కిరణ్, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షులు భగవంతు, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు శారద, ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏజీ భుట్టో, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బీ భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రగశీల యువజన సంఘం నాయకులు ఆనంద్, సలీం, అంజప్ప, సిద్దు, శివ, మల్లేష్, రాము,బాలు, రవి,మహాదేవి, రఘు, చంద్రశేఖర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనుల పరిశీలన



జోగులాంబగద్వాల : గద్వాల జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు భాగంగా భాగంగా నిర్మాణం అవుతున్న మల్టీపర్పస్ కమిటీ హాల్, 300 పడకల హాస్పిటల్ నిర్మాణం పనులను ఆదివారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ఇంటిగ్రేడ్ మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్ మురళి, కృష్ణ సర్పంచ్ రఘు వర్ధన్ రెడ్డి,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక ..

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం మల్దకల్ మండలంలోని దాసరపల్లి బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లోచేరారు.బవాని ప్రసాద్, మహేందర్, నర్సింలు, నవీన్, విజయ్, వీరేష్, సర్వేష్ , సర్వేష్ అంజి, మాల, నర్సింలు, చాకలిసర్వేశ్, నర్సింలు, మెకానిక్, సర్వేష్, సూరి ,సామేంద్ర, రాముడు, కర్రన్న, వెంకటేష్ ,మల్లేష్ ,సవరప్ప కర్ణలపాటు మరికొంత మంది ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికీ ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, సర్పంచ్ భరత్ రెడ్డి , బీఆర్ఎస్ నాయకులు దివాకర్ రెడ్డి , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ



గట్టు : గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు.. మండలంలోని మాచర్ల గ్రామంలో పంచాయితీ కార్యాలయం వద్ద మాచర్ల గ్రామ ఎంపీటీసీ షమీమ్ బేగం ఇబ్రహీం, మాచర్ల గ్రామంలో బతుకమ్మ చిరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి ప్రదీప్ , బీఆర్ఎస్ నాయకులు ఎండీ మహిబూబ్ , ఉప సర్పంచ్ ఉరుకుందు, వార్డు మెంబర్ శశికళ , హుసేన్ వెంకటేష్ , చెన్నప్ప, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వడ్ల నర్సింహులు ఎతోనయ్య ,శేశన్న , చంద్రయ్య , రాజు , బుజ్జి , శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవ సభకు తరలిన ముదిరాజ్‌లు



మరికల్ : హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్లో జరిగే ముదిరాజుల ఆత్మ గౌరవ సభకు మండలకేంద్రం నుంచి ఆదివారం తెలంగాణ చౌరస్తా ఆవరణలో నినాదాలు చేస్తూ మరికల్ మండలంలోని అన్ని గ్రామాల ముదిరాజ్‌లు భారీ ఎత్తున తరలివెళ్లారు. ఈ కార్యక్రమం లో మరికల్ మండల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు కానుగంటి నారాయణ, జంపుల్ కొండన్న, అడిగొని శేఖర్, పోలేమోని నారాయణ, కుర్మన్న డైరెక్టర్ ,ఆర్మీ తిరుపతయ్య, పల్లేగడ్డ సర్పంచ్ ఆంజనేయులు, పొలేమోని రామకృష్ణ, పెంట మీది రఘు, జంగిడీ. ఆంజనేయులు, మోగులయ్య, కాటేకొండ రఘు, జిన్నారం ఆంజనేయులు, పుసల్ పహాడ్ రజెంకటేయ్య, చిత్తనూర్ రాజు, తదితరులు ఉన్నారు.

నేడు మండలానికి ఎమ్మెల్యే రాక

గట్టు : మండలానికి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి విచ్చేస్తున్నట్లు ఎంపీపీ విజయ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటన తెలిపారు. గట్టు మండలం అరగిద్ద గ్రామంలో మండలంలోని ఉదయం 9:30 గంటలకు ఉప ప్రాథమిక మినీ ఆరోగ్య కేంద్రంను ఎమ్మెల్యే ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 10:00 గంటలకు గట్టు మండలం మిట్టదొడ్డి గ్రామంలో ఉప ప్రాథమిక మినీ ఆరోగ్య కేంద్రంను ప్రారంభిస్తారని, ఉదయం 10:30 గంటలకు గట్టు మండలం చాగదోన గ్రామంలో మన ఊరు మన బడిని ప్రారంభిస్తారని, ఉదయం 11:00 గంటలకు గట్టు మండలం అంతంపల్లిగ్రామంలో అదనపు తరగతి గదులు, ప్రహరీని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. మధ్యాహ్నం 12:00 గంటలకు గట్టు మండలం లింగాపురంలో మన ఊరు మన బడి, అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు.చైర్మన్లు, ఎంపీపీలు, జెడ్పీటీ సీలు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, సింగల్ విండో, వ్యవసాయ మార్కెట్ యార్డ్, రైతుబంధు, ఆలయ కమిటీ డైరెక్టర్లు, గద్వాల టౌన్ ,మండలం పార్టీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, మహిళా అధ్యక్షులు ,కార్యవర్గ సభ్యులు, టౌన్ పార్టీ యూత్ అధ్యక్షులు ,కార్యవర్గ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సరితకు టికెట్ ఇవ్వొద్దంటూ ధర్నా



జోగులాంబ గద్వాల : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల టికెట్ల అంశంపై ఆదివారం కాంగ్రెస్ వార్ రూంలో స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మురళీధరన్ అధ్యక్షతన జరుగుతున్న స్క్రీనింగ్ కమిటీ మీటింగ్ గద్వాల అసెంబ్లీ టికెట్‌ను బీఆర్ఎస్ కోవర్టు సరితాతిరుపతయ్యకు ఇవ్వొద్దని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి డా.కురువ విజయ్ కుమార్ ,గద్వాల కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలోని కాంగ్రెస్ వార్‌రూమ్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ ఉదయ్ పూర్ డిక్లరేషన్ ప్రకారం.. కొత్తగా పార్టీలోకి వచ్చిన సరితా తిరుపతయ్య లాంటి పారాచూట్ లీడర్లకు టికెట్ ఇవ్వొద్దని, ఇస్తే మళ్లీ పార్టీ మారే ప్రమాదం ఉందని ఈ సందర్భంగాా నినాదాలు చేస్తూ కాంగ్రెస్ అగ్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. ఓయూ లో తెలంగాణ ఉద్యమంలో పని చేసి జైలుకు వెళ్లిన తమకు 2018 ఎన్నికలలో రాహుల్ గాంధీ ఓయూ విద్యార్థి నాయకులకు ఎన్నికలలో పోటీ చేసే అవకాశం ఇస్తామని మాట ఇచ్చారని, రాహుల్ గాంధీ మాటను ఈ ఎన్నికలలో నెరవేర్చాలని కోరారు. అదేవిదంగా బీఆర్ఎస్ ప్రభుత్వంపై గత 10 సంవత్సరాలుగా పోరాటం చేస్తూ కూడా ఎన్నో కేసులను ఎదుర్కొంటూ పార్టీ కోసం పని చేస్తున్న తన లాంటి విద్యార్థి నాయకుడికి గద్వాల అసెంబ్లీ టికెట్ ఇవ్వాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ హై కమాండ్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, మల్దకల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రామ్ కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త మోటర్ ఏర్పాటు



నారాయణపేటటౌన్ : నారాయణపేట మండలంలోని ఎక్లాస్పూర్ గ్రామంలో ఆదివారం సర్పంచ్ జమున బాయి బాలాజీరావు నూతన మో టార్‌ను బోరుకు భిగించి నీటిని విడుదల చేశారు. పాతబోరుమోటార్ చెడి పోయింది.. దీంతో గ్రామ ప్రజల అభిప్రాయం మేరకు... మోటర్‌ను తొలగించి కొత్త మోటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డుమెంబర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

- జెడ్పీ చైర్ పర్సన్ సరిత

గట్టు /దరూర్ : పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని జెడ్పీ చైర్ పర్సన్ సరిత అన్నారు.ఆదివారం తిరగబడదాం.. తరిమికోడదాం కార్యక్రమంలో భాగంగా.. మండలంలోని లింగా పురం, ముచ్చోనిపల్లి, తుమ్మలపల్లి గ్రామా ల్లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ గద్వాల నియో జకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్ పర్సన్ జెండావిష్కరణ చేశారు. ఈ సంద ర్భంగా గ్రామంలోని పురవీధులలో తిరుగుతూ బీఆర్ఎస్, బీజేపీ ప్రభు త్వాల అక్రమాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ తెలంగాణ మహిళలకు అండగా ఉంటుం దని అన్నారు. పేద ప్రజల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు గద్వాల నియో జకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీలో ఉంటున్నట్లు తెలిపారు. ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు. అలాగే కేటీ దొడ్డి , నందిన్నే కేటీదొడ్డి మండలం, మల్లాపురం తండా, లో కాంగ్రెస్ జెండాను ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, అమరావాయి కృష్ణారెడ్డి, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, మాచర్ల వరలక్ష్మి వెంకటస్వామి గౌడ్, గట్టు ధనలక్ష్మి కృష్ణమూర్తి,సత్యనా రాయణ,మాచర్ల లక్ష్మణ్,తుమ్మలపల్లి ఆంజనేయులు, తుమ్మలపల్లి రవి, అంజి, నరసింహులు, గోవింద్,తాయప్ప, చైతన్య, నరసింహులు, నాగే ంద్ర, లింగాపురం ఉప సర్పంచ్ కురువ రమేష్, నరిసింహులు, రాజు, నాగ రాజు, గద్వాల నర్సింహులు, సుకుమార్, కిష్టన్న, తిమ్మప్ప, ముచ్చోనిపల్లి ఉరుకుంద, నరసింహులు, వీరన్న, శేఖర్ గౌడ్, హన్మంతు రెడ్డి, పెద్ద హన్మంతు, భాస్కర్, జాన్, సుధాకర్, బల్గేర బజారన్న, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, పాల్వాయి భాస్కర్ రెడ్డి, ఎల్కూర్ తిమ్మప్ప, శేఖరయ్య, సతీష్, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, రామకృష్ణ, కుమార్ రెడ్డి, జనార్దన్, రఫీ, మనోజ్, గంజి రాములు, కొండపల్లి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు సాధించిన వారికీ సన్మానం



గట్టు : పోలీస్ శాఖలో వివిధ విభాగలలో ఉద్యోగాలు సాధించిన 21 మంది అభ్యర్థులకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. తిరుగబడుదాం - తరిమికొడదాం కార్యక్రమంలో తాలూకా కోఆర్డినేటర్ బలగేర నారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రేపల్లె క్రిష్ణా , జోగులాంబ గద్వాల జిల్లా ఉపాధ్యక్షులు వరలక్ష్మి వెంకట్ స్వామి గౌడ్, ఎంపీటీసీల సంఘం జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు గట్టు క్రిష్ణా, గట్టు మండల అధ్యక్షులు మాభాష, అరగిద్ద నర్సిములు అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మండలంలోని మాచర్ల గ్రామం లోని ఎస్సీ కాలనీలో ఎంజీ స్వామి రావు , బొగ్గుల రవిలు కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన సందర్భంగా వారినీ వారి స్వగ్ర హం వద్ద డీసీసీ ఉపాధ్యక్షులు వరలక్ష్మి వెంకటస్వామిగౌడ్ ఆధ్వర్యంలో పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికీ కాంగ్రెస్ మండల పార్టీ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రె స్ పార్టీ నాయకులు గుడిసె సా బయ్య, ఎంజీ నరసింహులు, ఎంజీ శివ రాజు , గుడిసె ఆశీర్వాదం, సుందరజు , హనుమంతు , వై. బాబు దూల య పోగుల చెన్నప్ప కాశీమి బోగ్గులు చిన్నయ్య, కర్ల స్మైల్ బతులయ్య నరసింహులు , కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ పెద్ద లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కృష్ణాకు బయలుదేరిన పీవైఎల్ నాయకులు

ఊట్కూర్ : కృష్ణా మండల కేంద్రంలో జరిగే ప్రగతి జిల్లా యువజన సంఘం జిల్లా మహాసభకు మండలంలోని బిజ్వార్ గ్రామం నుంచి ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిద్ధు ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనంలో బయలుదేరారు.బయలుదేరిన వారిలో ప్రగతిశీల యువజన సంఘం నాయకులు తిరుమలేష్ , గోవర్ధన్, రవి, బాలకృష్ణ , పరశురాం, శీను పాల్గొన్నారు.

రెండోరోజు కొనసాగిన పాదయాత్ర

గట్టు : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ అలంపూర్ నుంచి హైదరాబాద్ వరకు చేపట్టిన మాదిగల విశ్వరూప మహా పాదయాత్ర ఆదివారం కొనసాగింది. లింగన్‌వాయి గ్రామం నుంచి తక్కశిల గ్రామం వరకు సాగిన పాదయాత్రలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బలిగెర ఏసన్నతో పాటు గట్టు మండల ఎమ్మార్పీఎస్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘన నివాళి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం మాతృమూర్తి శారదమ్మ మృతి చెందారు. ఆదివారం కర్నూల్ జిల్లా, ఆలూరు తాలూకా, చిప్పగిరి మండలం గుమ్మనూరు గ్రామంలో గట్టు జెడ్పిటిసి బస్సు శ్యామల హనుమంతు నాయుడు ఆమె పార్థీవ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.